క్రీడలతో మానసికోల్లాసం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- **మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

ఉప్పునుంతల, ఏప్రిల్ 15: క్రీడలతో మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం మండలంలో బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏపీఎల్ అంబేద్కర్ ప్రీమీయం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్‌చేసి వారిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, పాల శీతలీకరణ కేంద్రం మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు బాలునాయక్, మల్లేశ్, కృష్ణయ్య, రవినాయక్, నాయకులు శ్రీను, కొట్టే శ్రీనివాసులు, ఎల్లయ్యయాదవ్, చిన్న జంగయ్య, బాలస్వామి, రాజు, సింగిల్ విండో డైరెక్టర్ సాయిబాబు, పర్వతాలు, శేఖర్, అశోక్‌రెడ్డి, బాలకృష్ణ, తిరుపతయ్య, శేఖర్, విక్రం సింగ్, నరేశ్, బాలునాయక్, మహేందర్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- **డీఈవో రమేశ్‌కుమార్**

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

వెల్దండ, ఏప్రిల్ 15: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో రాజీపడే ప్రసక్తే ఉండొద్దని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. అదేవిధంగా నేడు మండలంలోని కస్తూర్బా, మోడల్ స్కూల్, ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు ఏంఈవో చంద్రుడు తదితరులు ఉన్నారు.

శ్రీశైలంలో వార్షిక కుంభోత్సవం

అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీశైలం, ఏప్రిల్ 15 : శ్రీశైల మహా క్షేత్రంలో భ్రమరాంబ అమ్మవారికి వార్షిక కుంభోత్సవ సాత్విక బలి ఘనంగా జరిగింది. మంగళవారం గ్రామ దేవత అంకాలమ్మ, భ్రమరాంబా దేవికి నవావరణ, త్రిశతి, ఖడ్గమాల, అష్టోత్తర కుంకుమార్చన, పారాయణలు వంటి కార్యక్రమాలను నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ సాంప్రదాయంగా రజకునిచే శ్రీచక్రం వద్ద స్థలశుద్ధి చేసి ముగ్గులు వెయించి పూజలు చేశారు. వందల కేజీల పసుపు కుంకుమలతో ఆలయ ఈవో దంపతులు అర్చకులచే శాంతి ప్రక్రియను పూర్తిచేశారు. అనంతరం సుమారు ఐదువేలకు పైగా గుమ్మడి కాయలతో పాటు కొబ్బరికాయలు, నిమ్మకాయలతో అమ్మవారి ఆలయ సింహ మండపం వద్ద సాత్విక బలి సమర్పించారు. అనంతరం హరి హరరాయ గోపురం వద్ద కోటమ్మవారికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మడి నిమ్మకాయలతో సాత్విక బలి చేపట్టారు.

ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ ఏవీ..?

- **బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు గణేశ్**

మాట్లాడుతున్న గణేశ్

కల్వకుర్తి, ఏప్రిల్ 15: ఉద్యోగాల భర్తీ చేపట్టకుండా, జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా సీఎం రేవంత్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిరుద్యోగులను నిలువునా ముంచిందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు దారమోని గణేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటుచేసిన స్థానిక విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి మాట్లాడారు. నిరుద్యోగ యువతకు రూ.4 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, 18 ఏళ్లు నిండిన యువతులకు స్కూటీలు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఊసురు మరిచిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరంన్నర దాటిపోయిందని, ఇప్పటివరకు రెండువేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రకటించిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రకటించుకునే దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. శేఖర్‌గౌడ్, రమేశ్, కృష్ణ, పరుశరాములు, రవి పాల్గొన్నారు.

BEFORE THE SOLE ARBITRATER/ DUPTY. REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 369 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD.,
...DISPUTANT/PETITIONET
And
G.Shiva Jyothi and Others ...OPPONENTS
NOTICE
1. Smt. G. Shiva Jyothi W/o B. Kiran Kumar, Aged: 38 years, Occ: Business, R/o. H. No. 16-119, Appayapally Village, Lingal Mandal, Nagarkurnool Dist, Cell No. 9848573132.
2. B. Kiran Kumar S/o B. Sri Hari, Aged: 38 years, Occ: School Asst. Emp. ID: 1750952, O/o. ZPHS, Thimmajipet Village and Mandal, Nagarkurnool Dist, R/o. H. No. 16-119, Appayapally Village, Lingal Mandal, Nagarkurnool Dist, Cell No. 9010192288.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLE ARBITRATER/ DUPTY. REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 167 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD.,
...DISPUTANT/PETITIONET
And
Annapurna and Others ...OPPONENTS
NOTICE
2. O. Praveen Kumar S/o. O. Krishnaiah, Aged: 47 years, Occ: Assistant Manager, Employee ID.00642960, O/o. State Bank of India, Nagarkurnool Town and Dist, R/o. H. No. 2-23, Housing board colony, Nagar kurnool Town and Dist.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
★ I, **MOHAMMED UMAR IBRAHIM** S/o **MOHAMMED IBRAHIM,** Passport No : E 2321825, R/o : 1-5-39/4, New Town, Mahabub Nagar - 509001. Changed my name as **MOHAMMED OMAR IBRAHIM.**
NT-MBNR
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

23న నల్లమలలో వాటర్‌షెడ్ యాత్ర

- **అదనపు కలెక్టర్ దేవసహాయం**

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దేవసహాయం

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 15: ఈనెల 23న జిల్లాలోని నల్లమల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలోని పలు మండలాల్లో వాటర్‌షెడ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ దేవసహాయం తెలిపారు. ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన పథకంలో భాగంగా నియోజకవర్గంలోని అమ్రాబాద్, ఉప్పునుంతల మండలంలోని బీకే లక్ష్మాపూర్ గ్రామంలో వాటర్‌షెడ్‌యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో వాటర్‌షెడ్‌యాత్రపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలతోపాటు కలెక్టర్ పాల్గొననున్నట్లు, వాటర్‌షెడ్ యాత్రకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. నీటివనరులకు పర్యావరణానికి కీలకమైనవి, వాటిని సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యమని, వాటర్‌షెడ్‌ల ప్రాముఖ్యతను, వాటిని పరిరక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు వివరించారు. 23న వాటర్‌షెడ్ పథకంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్‌షెడ్ నిర్వహణలో స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖాధికారి జగన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

17నుంచి సదరం క్యాంప్‌లు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 15: ఈ నెల 17నుంచి సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. సంబంధిత దివ్యాంగులు ఈనెల 16న స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఈ నెల 17న, 25న ఉదయం 10గంటలకు కంటిచూపు లోపం గల దివ్యాంగులకు క్యాంప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. 23, 28 తేదీల్లో శారీరక దివ్యాంగులకు 22న వినికిడి లోపం వారికి 24న క్యాంప్‌లను జిల్లా జనరల్ దవాఖానలో నిర్వహించనున్నట్లు డీఆర్‌డీవో తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఊర్కొండ, ఏప్రిల్ 15: మండల కేంద్రంలోని మాధారంలో ఉన్న 33 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతు వల్ల బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయన్నాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని ఉన్న గ్రామస్తులకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1 గంటలకు విద్యుత్ సరఫరా ఉండదని, ఆయా గ్రామాల రైతులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 15: వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు ఎం బాలనర్సింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 15: మండలంలోని ముకురాలలో ఎస్సీ కాలనీ రహదారిపై నూతనంగా కల్వర్టును నిర్మించాలని కోరుతూ.. ఎంపీడీవో వెంకట్రాములుకు సీపీఎం నాయకులు వినతి పత్రాన్ని మంగళవారం అందించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న కల్వర్టు గుండా వర్షపు నీరు బయటకు వెళ్లక పోవడంతో ఇళ్లలోకి రావడంతో ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. నూతన కల్వర్టు నిర్మించి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆంజనేయులు, నాయకులు పరమేశ్, వెంకటయ్య, హుసేన్, రామార్జున్, బద్రీ తదితరులు ఉన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

వెల్దండ, ఏప్రిల్ 15:క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించి, విజయావకాశాల కోసం ప్రయత్నం చేయాలని కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు రవీందర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కొట్రలో నిర్వహించిన కొట్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపునకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు స్నేహ సంబంధాలు పెంపొందించుకునేందుకు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు, క్రీడాకారులు ఉన్నారు.

పూలే అంబేద్కర్ స్ఫూర్తితో

సమస్యలపై పోరాడుదాం

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 15: పూలే అంబేద్కర్ స్ఫూర్తితో మహిళల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మహిళల హక్కుల పరిరక్షణ యాత్ర ఈ నెల14న హైదరాబాద్‌లో ప్రారంభమై మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకున్నది. జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో మహిళలు పెద్ద ఎత్తున బస్సుయాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి గురించి, స్త్రీల సమాన హక్కుల గురించి వివరించారు. ఈ యాత్ర ఈ నెల 20వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, జిల్లా అధ్యక్షురాలు నిర్మల, నాయకురాలు శ్రీలక్ష్మి, చిన్నమ్మ, ఈశ్వరయ్య, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి, సీఐటీయూ ఆర్ శ్రీనివాసులు, అంతటి కాశన్న, నాగపూల్ మధు పాల్గొన్నారు.

ఎంఈవోకి వినతి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 15: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ల పేరిట దోపిడి ప్రారంభించారని, దోపిడికి పాల్పడుతున్న పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. ఎంఈవో శంకర్‌నాయక్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం వినతిని అందజేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభంకాకముందే పాఠశాలలో అడ్మిషన్ పొందిన వారికి డిస్కౌంట్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ దోపిడి చేస్తున్నారని వారు వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

నేడు భూ భారతి చట్టంపై అవగాహన

వంగూరు, ఏప్రిల్ 15: మండలంలోని పోల్కంపల్లిలో రైతువేదికలో బుధవారం భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్‌రావు, ఏవో ప్రియదర్శిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితోపాటు సభ్యులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. రైతులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

మర్రిపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

చారకొండ, ఏప్రిల్ 15: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య ఉంటుందని జీహెచ్‌ఎం భగవాన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిపల్లి, శాంతిగూడెం, గైరాన్‌తండా, అగ్రహారంతండా తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ విద్యార్థులను చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. మాడ్గుల ఎంఈవో సర్దార్‌నాయక్, ఉపాధ్యాయులు యాదగిరి, రాజేందర్‌రెడ్డి, కమలాకర్‌రావు, బాలోజినాయక్, వెంకటరెడ్డి, మహిపాల్‌నాయక్, లలిత, డాక్యానాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 15: మండలంలోని వావిళ్లబావిలో ప్రభుత్వ పాఠశాలను మంగళవారం ఎంఈవో శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల సమయపాలనపై ఆరా తీశారు. ఎస్2 పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని, వచ్చే విద్యాసంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నిరుద్యోగలందరికీ యువ వికాసం అందించాలి

తాడూరు, ఏప్రిల్ 15: మండలంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో ఉన్న నిరుద్యోగులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం అమలయ్యే విధంగా చూడాలని హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్ర బాలు అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీడీవో ఆంజనేయులుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మానవ హక్కుల సంఘం నేతలు రాజు, నరేశ్, వెంకటేశ్, భూషన్న తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు పూర్తిచేయాలి

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 15: మున్సిపల్ పరిధిలో చుక్కాయిపల్లి మూడో వార్డులోని కొన్ని చోట్ల సైడ్ డ్రైనేజీలు నిర్మించి రెండు నెలలు కావస్తున్నా మిగతా పెండింగ్ పనులు సదరు కాంట్రాక్టర్ మధ్యలో వదిలేశారని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ మాదిగ ఆరోపించారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మిగిలిన పనులను పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

రాస్తారోకో చేస్తున్న హిందూ సంఘాల నాయకులు

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 15: కాంగ్రెస్‌కు చెందిన కాశన్న యాదవ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని హిందుత్వ సంఘాలు మంగళవారం డిమాండ్ చేశాయి. పట్టణంలో హిందుత్వ సంఘాల సభ్యులు రాస్తారోకో నిర్వహించి, అనంతరం గోకుల్ నగర్‌లోని కృష్ణుడి మందిరం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 14 బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కాశన్న భగవద్గీతను కించపరిచేవిధంగా మాట్లాడడం సరికాదని హిందూ సంఘాల నాయకులు అన్నారు. సునీతా విలియమ్స్ 9నెలల పాటు అంతరిక్షంలో ఉంటే భగవద్గీత తన వెంట ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు కలుగలేదని తానే స్వయంగా చెప్పారని, ఇటువంటి భగవద్గీతపై తక్కువ చేసి మాట్లాడడం సబబు కాదని పలువురు పేర్కొన్నారు. అనంతరం యాదవకుల సంఘాలతో మాట్లాడి బహిరంగ క్షమాపణ చెప్పేవరకు ఆందోళనలు చేస్తామన్నారు. హిందూ సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

స్కూళ్లు తెరిచే లోగా యూనిఫాంలు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

కోడేరు, ఏప్రిల్ 15: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచేలోపు విద్యార్థులకు యూనిఫాంలు అందించాలని ఎంఈవో భాస్కర్ శర్మ సూచించారు. మంగళవారం మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో టైలర్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం దుస్తులను మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా స్థానికంగా ఉన్న టైలర్‌కు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ నెల 18లోపు మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలలో విద్యార్థుల కొలతలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎం పార్వతమ్మ, సీఆర్పీలు సాయికుమార్, విజయలక్ష్మీ, నాజ్యానాయక్, సిబ్బంది నాగేంద్రం పాల్గొన్నారు.

కొనసాగుతున్న సహాయక చర్యలు

అచ్చంపేట, ఏప్రిల్ 15 : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ డీ2 ప్రదేశంలో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగి మంగళవారం నాటికి 53వ రోజుకు చేరుకున్నది. అయినా టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఆరుగురి మృతదేహాలకు సంబంధించిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. టన్నెల్ లోపల చివరగా ప్రమాదం జరిగిన ప్రదేశంలో 45 మీటర్లు సహాయక చర్యలు చేపట్టడానికి అవకాశం లేనందున అక్కడ డేంజర్ జోన్ అంటూ కంచె ఏర్పాటు చేశారు. డేంజర్ జోన్ కంచె వరకు చేరుకోవడానికి మిగిలిన 20 మీటర్ల లోపు మృతదేహాలు లభ్యమైతే బయటకు తీస్తారు. అక్కడ కూడా మృతదేహాలు ఆచూకీ లభించకపోతే డేంజర్ జోన్‌లో ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. సహాయక చర్యలను ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

యంత్రాల సహాయంతో మట్టిని తోడుతున్న సిబ్బంది

బిజినేపల్లిలో గాలివాన బీభత్సం

- **విరిగిపడిన చెట్లు**

విద్యుత్ వైర్లపై విరిగిపడిన చెట్టు

బిజినేపల్లి, ఏప్రిల్ 15: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా గాలివాన రావడంతో పాలెం-బిజినేపల్లి గ్రామాల మధ్య పెద్దపాటి వృక్షం విరిగి విద్యుత్ తీగలపై పడింది. దీంతో పలు గ్రామాల్లో రెండు గంటలపాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. గాలివానతో కోత దశకు వచ్చిన మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగాయి. దీంతో ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటలు అకాల వర్షానికి నేలకొరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

నల్లమలలో మోస్తరు వర్షం

అమ్రాబాద్, ఏప్రిల్ 15 : నల్లమల ప్రాంతమైన అమ్రాబాద్ మండలంలోని మాచారం, కొత్తపల్లి, వెంకటేశ్వర్లబావి తదితర గ్రామాల్లో మోస్తారు వర్షం కురిసింది. ఎండా తాపంతో అల్లాడుతున్న ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది.

నర్సరీలపై నిర్లక్ష్యం వహించొద్దు: ఎంపీడీవో

చారకొండ, ఏప్రిల్ 15: గ్రామాల్లో ఏర్పాటుచేసిన నర్సరీలపై నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని గోకారంలో నర్సరీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన ఎంపీవో వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే వానకాలం నాటికి నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలన్నారు. నర్సరీలో పిచ్చి మొక్కలుంటే తొలగించి, ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను సారంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి చెన్న కేశవులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

అమ్రాబాద్ ఏప్రిల్ 15 : పదర మండలం ఉడిమిళ్ల గ్రామ నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను ఎంపీడీవో వెంకటయ్య మంగళవారం పరిశీలించారు. ఎండకు మొక్కలు వాడకుండా నీడలను ఏర్పాటుచేయాలని, మొక్కలకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలని సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

పూడికతీత పనుల పరిశీలన

ఊర్కొండ, ఏప్రిల్15: మండలంలోని బొమ్మరాజుపల్లిలో కొత్తకుంటలో ఉపాధిపథకం కింద కొనసాగుతున్న పూడికతీత పనులను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండాకాలం కావడంతో కూలీలు షెడ్ ఏర్పాటు చేసుకొని పనులు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రాంరెడ్డిపల్లిలో పంచాయతీ రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మణ్ నాయక్, ఏపీవో నర్సింహులు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.


చారకొండ: మొక్కలు పరిశీలిస్తున్న ఎంపీడీవో

బాధిత కుటుంబానికి అండగా ఉప్పల ట్రస్ట్

బాధిత కుటుంబంతో ఉప్పల వెంకటేశ్

కల్వకుర్తి, ఏప్రిల్ 15: మండలంలోని గుండూర్‌కు చెందిన బోడ బీరప్ప కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. బీరప్ప ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబాన్ని నేరుగా పరామర్శించారు. ట్రస్ట్ నుంచి బీరప్ప ఇద్దరు కుమారులను చదివిస్తానని హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కల్వకుర్తి/ ఉప్పునుంతల, ఏప్రిల్ 15: పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం, ఊర్కొండ మండలంలోని 22ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పీఏసీఆర్ కార్యాలయంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నియమ నిబంధనలను వివరించారు. జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ సీఈవో వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఉప్పునుంతలలో పీఏసీసీఎస్ ద్వారా 9వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సింగిల్‌విండో చైర్మన్ భూపాల్‌రావు, సీఈవో రవీందర్‌రావు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

లింగాల, ఏప్రిల్ 15 : మండలంలోని రాయవరం సమీపంలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు అంబట్‌పల్లి సెక్షన్ అధికారి రాంబాబు తెలిపారు. యాపట్ల, రాయవరం మధ్యలోని అటవీ ప్రాంతంలో ఉన్న గొర్రెమడుగు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు గస్తీ తిరుగుతున్న సమయంలో పట్టుబడినట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లను మండల కేంద్రంలోని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు.

నేడు చింతామణి నాటక ప్రదర్శన

నాగర్‌కర్నూల్‌రూరల్, ఏప్రిల్ 15: తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా కందనూలు కళా సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిగార్డెన్స్‌లో చింతామణి నాటకం ప్రదర్శించబడునని సంస్థ అధ్యక్షుడు బి నర్సింహారెడ్డి తెలిపారు. నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా కళాకారులు, శాసన మండలి సభ్యులు, ప్రజాకవి గోరటి వెంకన్నచే 40సంవత్సరాలుగా నాటక రంగానికి విశిష్ట సేవలందిస్తున్న మహబూబ్‌నగర్‌కు చెందినవి. నారాయణ విశ్రాంత మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కళా సేవా పురస్కారంతో సత్కరించుడునని, ఇదే సందర్భంలో జిల్లాలోని అన్ని కళారంగ సంస్థల అధ్యక్షులను సన్మానించుడునని ఆయన తెలిపారు. కవులు, కళాకారులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నాగర్‌కర్నూల్‌టౌన్/రూరల్, ఏప్రిల్ 15: అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని మాపక శాఖ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకొని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎలా వ్యవహరించాలో వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల సంయుక్త సమావేశం

నార్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 15: జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ప్రజా సంఘాలు ఏర్పాటుచేసిన సంయుక్త సమావేశానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కాగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ.. కేంద్రం ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ నె 20న నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బండిలక్ష్మీపతి, నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, డీహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి దాసరి మురళీకృష్ణ, సురేశ్, సుభాశ్, సత్యం, శ్రీను పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి చికిత్స శిబిరం

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 15: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో 16న ఉదయం 9నుంచి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట్‌దాసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9440876556కి సంప్రదించాలన్నారు.

నారాయణపేట, నాగర్‌కర్నూల్ సెషన్స్ జడ్జీల బదిలీ

నారాయణపేట, ఏప్రిల్ 15: రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం జరిగిన 38మంది జడ్జీల బదిలీల్లో భాగంగా ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట, నాగర్‌కర్నూల్ సెషన్స్ జడ్జీలు బదిలీ అయ్యారు. నారాయణపేట ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అబ్దుల్ రఫీ మహబూబాబాద్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మంచిర్యాల ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు నారాయణపేటకు రానున్నారు. అలాగే నాగర్‌కర్నూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న రాజేశ్‌బాబు తెలంగాణ స్టేట్ వక్ఫ్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో హైదరాబాద్ మెట్రో పాలిటన్ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న డి.రామకాంత్ ఇక్కడికి రానున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.